Sakshi 01-04/04/23

# రాయదుర్గం మెట్రో స్టేషన్‌కు మరో దారి

- లెమన్‌ట్రీ హోటల్ వైపు ఏర్పాటు
- నేటి నుంచి అందుబాటులోకి
- ఐటీ ఉద్యోగులకు ఎంతో ఊరట



సాక్షి, సిటీబ్యూరో: రాయదుర్గం మెట్రో స్టేషన్‌కు మంగళవారం నుంచి మరో కొత్త దారి అందుబాటులోకి రానుంది. ప్రస్తుతం ఈ స్టేషన్‌కు రాకపోకలు సాగించేందుకు మూడు వైపులా మార్గాలు ఉన్నాయి. కొత్తగా ఆర్మ్-బి వైపు 4వ మార్గాన్ని ప్రారంభించనున్నట్లు ఎల్అండ్‌టీ హైదరాబాద్ మెట్రో రైల్ అధికారులు తెలిపారు. మెట్ల మార్గంతో పాటు ఎస్కలేటర్‌ను కూడా ఏర్పాటు చేశారు. లెమన్ హోటల్ వైపు ఈ కొత్త మార్గం అందుబాటులో ఉంటుంది. దీంతో ఇటు వైపు నుంచి మెట్రోస్టేషన్‌కు రాకపోకలు సాగించే వందలాది మందికి ఎంతో ఊరట లభించనుంది. ఐటీ ఉద్యోగులతో పాటు, వివిధ సంస్థల్లో పని చేసేవారు ఈ మార్గం నుంచి రాకపోకలు సాగించనున్నారు. ప్రస్తుతం ఉదయం, సాయంత్రం రద్దీ ఎక్కువగా ఉండే సమయంలో ప్రయాణికులు ఇబ్బందిపడాల్సి వస్తోంది. లెమన్ ట్రీ హోటల్ వైపు మార్గం ఏర్పాటుతో ఇబ్బందులు తొలగిపోనున్నాయి. ప్రయాణికుల రాకపోకలు సాఫీగా సాగేందుకు అవకాశం ఉంటుంది. నగరంలోని అత్యధిక రద్దీ ఉండే మెట్రోస్టేషన్‌లలో ఒకటైన రాయదుర్గం నుంచి ప్రతి రోజు సుమారు 60 వేల మంది ప్రయాణం చేస్తారు. రాయదుర్గం మెట్రో స్టేషన్ నాల్గవ ద్వారాన్ని ప్రయాణికులకు అందుబాటులోకి తేవడం సంతోషంగా ఉందని హైదరాబాద్ మెట్రో రైల్ ఎండీ ఎన్వీఎస్‌రెడ్డి తెలిపారు. మెట్రో ప్రయాణికులకు మెరుగైన సదుపాయాలతో పాటు భద్రతను అందజేసేందుకు ఎల్అండ్‌టీ మెట్రోరైల్ ఎప్పటికప్పుడు తగిన చర్యలు చేపడుతోందని ఎల్ అండ్ టీఎంఆర్‌హెచ్‌ఎల్ ఎండీ కేవీబీ రెడ్డి చెప్పారు.

Eenadu 01-04/04/23

## రాయదుర్గం మెట్రో నాలుగో ద్వారం ప్రారంభం

ఈనాడు, హైదరాబాద్: అత్యంత రద్దీగా ఉండే రాయదుర్గం మెట్రోస్టేషన్‌లో ప్రయాణికుల వెతలు తీరనున్నాయి. మంగళవారం నుంచి ఆర్మ్-బి నాలుగో ద్వారం తెరవనున్నట్లు హైదరాబాద్ మెట్రోరైల్ సోమవారం ఓ ప్రకటనలో తెలిపింది. ఇక్కడ నిత్యం 60 వేల మంది రాకపోకలు సాగిస్తుంటారు. నూతన ద్వారానికి మెట్లతోపాటు ఎస్కలేటర్ ఉండటంతో రద్దీ వేళల్లో ప్రయాణికులకు సులువుగా ఉంటుందని హెచ్ఎంఆర్ఎల్ ఎండీ ఎన్వీఎస్‌రెడ్డి, ఎల్అండ్‌టీ ఎంఆర్‌హెచ్ఎల్ ఎండీ కేవీబీరెడ్డి అన్నారు.